గూడూరు: సిరా గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



సిరా గుర్తు చూపుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఆయన కుటుంబ సభ్యులు



ఎమ్మెల్యేతో చర్చిస్తున్న ఎమ్మెల్సీ కళ్యాణ్‌చక్రవర్తి



దక్కిలి: బారులు తీరిన ఓటర్లు



వెంకటగిరి: సిరా గుర్తు చూపుతున్న వైఎస్సార్‌ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



గూడూరు: పోలింగ్‌ బూత్‌ వద్దకు వస్తున్న పట్టభద్రుల అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి.



ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు

- ఓటుహక్కు వినియోగించుకున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ప్రముఖులు
- పోలింగ్‌ సరళిని పరిశీలించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి



గూడూరు: ఓటు వేసేందుకు క్యూలో నిల్చున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు



సూళ్లూరుపేట రూరల్‌: పోలింగ్‌ కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి



వెంకటగిరి: పోలింగ్‌ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తిరుపతి ఎంపీ డాక్టర్‌ ఎం గురుమూర్తి, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి తదితరులు

గూడూరు: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. తిరుపతి జిల్లా పరిధిలోని గూడురు డివిజన్‌లో పట్టభద్రుల ఓటింగ్‌ సరళి మందకొడిగా, ఉపాధ్యాయుల ఓటింగ్‌ ఉదయం నుంచే జోరుగా సాగింది. ఉదయం 8 గంటలకు పోలింగ్‌ ప్రారంభం అయ్యే సమయానికే క్యూలో ఉన్నవారికి అధికారులు కూపన్లు అందజేశారు. గూడూరు డివిజన్‌లో పట్టభద్రుల ఓట్లు 18,761 ఉండగా 12,963 మంది ఓటు హక్కును వినియోగించుకుని, 69.10 పోలింగ్‌ శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఓట్లు 1,345 ఉండగా, 1,220 ఉపాధ్యాయ ఓట్లు పోలై 90.71 శాతం నమోదు అయ్యింది. శాతం నమోదైంది. సాయంత్రం 4 గంటలకు 12,304 పట్టభద్రుల ఓట్లు పోలై 66 శాతం నమోదు చేసుకోగా, 1,220 ఉపాధ్యాయ ఓట్లు పోలై 90.71 శాతం నమోదు అయ్యింది.

పోలింగ్‌ సరళి పరిశీలన

పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యాంప్రసాద్‌ రెడ్డి డివిజన్‌లో పలు పోలింగ్‌ కేంద్రాల్లో పోలింగ్‌ సరళిని పరిశీలించారు. గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్‌, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌ చైర్‌పర్సన్‌ పొనకా దేవసేనమ్మ, పారిశ్రామిక వేత్త శివకుమార్‌రెడ్డి తదితరులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పంచాయతీ రాజ్‌ కార్యాలయంలో ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సాధారణ పౌరుడిలా క్యూలో నిల్చుని ఓటేశారు. గూడూరు డివిజన్‌లోని పలు పోలింగ్‌ కేంద్రాలను ఆర్డీఓ కిరణ్‌కుమార్‌ సోమవారం పరిశీలించారు.

గూడూరు రూరల్‌లో..

గూడూరురూరల్‌: పట్టణంలోని మండల పరిషత్‌ కార్యాలయం, ఎంఈఓ కార్యాలయాల్లోని పోలింగ్‌ బూత్‌ల్లో ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటలకు పోలింగ్‌ ప్రశాంతంగా జరిగింది. పోలింగ్‌ సరళిని అడిషనల్‌ ఎస్పీ రాజేంద్ర పరిశీలించి గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డికి పలు సూచనలిచ్చారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పోలింగ్‌ కేంద్రాల వద్ద పోలింగ్‌ అధికారులు మురళీకృష్ణ, నాగేంద్ర తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ 41 ఓట్లకు గాను 34 ఓట్లు పోలయ్యాయి. 82.9 శాతం నమోదయ్యింది. పట్టభద్రుల ఎమ్మెల్సీకి 1,044 ఓట్లకు గాను 661ఓట్లు పోలయ్యాయి. 63.3 శాతం నమోదైంది. సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, డీసీసీబీ చైర్మన్‌ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి పోలింగ్‌ కేంద్రాన్ని సందర్శించి ఎన్నికల సరళిని పరిశీలించారు. అలాగే నాయుడుపేట సీఐ వైవీ సోమయ్య, డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి పోలింగ్‌ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇన్‌చార్జ్‌ తహసీల్దార్‌ శ్రీనివాసులు, ఎంపీడీఓ సురేష్‌బాబు, ఎస్‌ఐ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రుల ఓటర్లు 1,237మందికి గాను 796 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 22 మందికి గాను 21మంది ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రులకు సంబంధించి 64.34 శాతం, ఉపాధ్యాయ సంబంధించి 95.45శాతం నమోదైంది. వైఎస్సార్‌సీపీ సీనియర్‌ నాయుకుడు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కలిమిలి రాజేశ్వరి, జేసీఎస్‌ కన్వీనర్‌ చింతల శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ గోను రాజశేఖర్‌, మండల ఉపాధ్యక్షుడు గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, విక్రమ సింహపురి ఆర్టీసీ రీజినల్‌ మాజీ చైర్మన్‌ చెలికం శంకర్‌రెడ్డి, దువ్వూరు రవీంద్రారెడ్డి, చెలికం భాస్కర్‌రెడ్డి, మాదిరెడ్డి మునిరామ్‌ రెడ్డిలు ఓటింగ్‌ సరళిని పర్యవేక్షించారు.

కలువాయిలో..

కలువాయి: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ ప్రశాంత వాతావరణంలో ముగిసింది. 105 మంది ఉపాధ్యాయులకు గాను 102 ఓటు పోలు కాగా 98 శాతం తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఓటర్లు 1,694 మందికి గాను 1,056 మంది ఓటుహక్కు వినియోగించుకోగా 60 శాతం నమోదు అయ్యింది. మాజీ శాసనమండలి సభ్యులు మాదాసు గంగాధరం, ఆయన కుటుంబ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్‌ రెడ్డి కలువాయి కేంద్రంలో తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

సైదాపురం: మండలంలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటింగ్‌ 64.94 శాతం నమోదు అయ్యింది. మండల ఎన్నికల ప్రత్యేకాధికారి విజయలక్ష్మి, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలంలో పట్టభద్రులు 1,524 మందికి గాను 990 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు తెలిపారు. 64.94 శాతం నమోదైందని వారు తెలిపారు. అలాగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 53 ఓట్లుకు గానూ 51 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. దీంతో 96.22 శాతం నమోదయ్యిందని వారు తెలిపారు. ఎస్‌ఐ నాగబాబు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. రాపూరు సీఐ కోటేశ్వరరావు ఎన్నికల సరళిని పరిశీలించారు. రాష్ట్ర సంగీత నృత్య అకాడమీ చైర్మన్‌ పోట్లేళ్ల శిరిష ఓటుహక్కు వినియోగించుకున్నారు.

తడలో..

తడ: ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. స్థానిక తహసీల్దార్‌ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన పోలింగ్‌కు పట్టభద్రులు 1,037 ఓట్లకు గాను 835 ఓట్లు పోలై, 80.5 శాతం నమోదైంది. సాయంత్రం నాలుగు గంటల సమయం తరువాత కూడా ఓటర్లు క్యూలో ఉండటంతో వారికి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ చేసి మరో అరగంట పోలింగ్‌ కొనసాగించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లకు సంబంధించి 19 ఓట్లకు గాను 18 మంది ఓటుహక్కు వినియోగించుకున్నారు. సూళ్లూరుపేట శాసన సభ్యులు కిలివేటి సంజీవయ్య పోలింగ్‌ స్టేషన్‌కి వచ్చి పోలింగ్‌ నిర్వహణ పరిశీలించారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సూళ్లూరుపేట సీఐ వెంటేశ్వరరెడ్డితో కలిసి పోలింగ్‌ బూత్‌ల వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. తహసీల్దార్‌ రామయ్య, ఎస్‌ఐ జేపీ శ్రీనివాసరెడ్డి, పోలింగ్‌ పర్యవేక్షించారు.

డీవీ సత్రంలో ..

దొరవారిసత్రం: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. పట్టభద్రులు 832 గాను 595 మంది ఓట్లు వేయగా 71శాతం, 25 ఉపాధ్యాయ ఓట్లు గాను 24 ఓట్లు పోల్‌ కాగా 96 శాతం ఓటింగ్‌ నమోదైంది. తహసీల్దార్‌ గోపినాథ్‌ రెడ్డి అన్ని ఏర్పాట్లు చేశారు. సీఐ సోమయ్య, ఎస్‌ఐ తిరుమలరావు ఎన్నికలు సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి పోలింగ్‌ కేంద్రాలను తనిఖీ చేశారు. పోలింగ్‌ కేంద్రాన్ని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తనిఖీ చేశారు. అలాగే సూళ్లూరుపేట చెంగాళమ్మ ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్‌ దువ్వూరు బాలచంద్రారెడ్డి పోలింగ్‌ సరళిని పరిశీలించారు. వీరి వెంట రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కళ్లత్తూరు రామ్మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్‌ ఈశ్వరవాక శ్రీనివాసులురెడ్డి, రమణారెడ్డి, మునస్వామినాయుడు, సురేష్‌రెడ్డి, మధురెడ్డి ఉన్నారు.

వాకాడులో..

వాకాడు: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 1,381 ఓట్లగాను 1,052 ఓట్లు పోలై 76.17 శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఓట్లు 105 గాను 100 ఓట్లు పోలై, 95 శాతం పోలింగ్‌ నమోదైంది.

కోటలో..

కోట: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల ఓటర్లు మొత్తం 2,758 మందికి గాను 2,021 మంది ఓటు వేయగా 73 శాతం ఓటింగ్‌ నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి 254 మంది ఓటర్లు ఉండగా 222 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి దంపతులు కోటలో ఓటుహక్కు వినియోగించుకున్నారు. వైఎస్సార్‌ సీపీ సీఈసీ సభ్యుడు కొడవలూరు ధనుంజయరెడ్డి, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఓటువేశారు.

రాపూరులో..

రాపూరు: ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ ప్రశాంతంగా జరిగినట్లు తహసీల్దార్‌ సుభాషిణి తెలిపారు. పట్టభద్రులు 1,749 మందికి గాను 1,147 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే ఉపాధ్యాయులు 110 మంది ఓటర్లగాను 104 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. రాపూరులో వైఎస్సార్‌ సీపీ ఉదయగిరి నియోజకవర్గ పరిశీలకులు మెట్టుకూరు ధనంజయరెడ్డి, జెడ్పీ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సరళిని జేసీఎస్‌ కన్వీనర్‌ దందోలు నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు నెల్లూరురవీంద్రారెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, నరసింహారెడ్డి, మధురెడ్డి, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ గంగిశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. మండలంలో మొత్తం 82 మంది ఉపాధ్యాయ ఓటర్లు ఉండగా 70 ఓటు వేయగా, పట్టభద్రులు 1,812 గాను 1,182 ఓటుహక్కు వినియోగించుకున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎన్నికల సరళిని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి పర్యవేక్షించారు. రూరల్‌ సీఐ దశరథరామారావు, ఎస్‌ఐ గోపాల్‌ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

చివరి ఓటు వినియోగంలో టీడీపీ ఓవర్‌ యాక్షన్‌

ఓటింగ్‌ ముగిసే సమయంలో టీడీపీ నేతలు ఓవర్‌ యాక్షన్‌ చేశారు. పోలీసులు మెయిన్‌ గేట్‌ వద్ద ఎవరైనా ఉంటే లోనికి రావాలని పిలవగా సూళ్లూరుపేట సచివాలయంలో పని చేసే ఓ మహిళా ఉద్యోగి పరుగున లోనికి వచ్చేసింది. గేట్‌ నుంచి కేంద్రం వద్దకు సుమారు 80 మీటర్లు ఉండగా అప్పటికే అక్కడ పీఓ గది తలుపులు వేసేశారు. దీంతో ఆ మహిళ ఓటు వేసేందుకు అనుమతి ఇవ్వాలని కోరగా టీడీపీ ఏజెంట్లు అధికారులతో వాగ్వివాదానికి దిగి, తమ వారికి కూడా ఓటుహక్కు కల్పించాలని పట్టు బట్టారు. దీంతో తహసీల్దార్‌ స్వర్ణ, సీఐ దశరథరామారావు కలుగజేసుకుని గూడూరు ఆర్డీఓ కిరణ్‌కుమార్‌కు విషయం తెలిపి, కేంద్రం ప్రాంగణంలోకి వచ్చేసినందున ఓటు హక్కు కల్పించాలనడంతో సమస్య సద్దుమణిగింది.

ఓజిలిలో..

ఓజిలి: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రులు 1,038 ఓట్లకుగాను 709 ఓట్లు పోల్‌ కాగా 68.76 శాతం, ఉపాధ్యాయులు 56 ఓట్లుకు గాను 54 ఓట్లు పోల్‌కాగా 97 శాతం నమోదైంది. పోలింగ్‌ సరళిని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పరిశీలించారు. సీఐ సోమయ్య, ఎస్‌ఐ దారం ఆదిలక్ష్మి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

నాయుడుపేటలో..

నాయుడుపేట: మున్సిపాలిటీలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికల రిటర్నింగ్‌ అధికారి, మండల తహసీల్దార్‌ రాజేంద్ర పర్యవేక్షణలో సాగాయి. అక్కడక్కడ టీడీపీ చోటా మోటా నాయ కులు దొంగ ఓటు వేసేందుకు తాపత్రయపడ్డారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్లు 380 మందికి గాను 352 మంది ఓటు వేయగా 92శాతం నమోదైంది. పట్టభద్రులు 4,532కుగాను 3,003 మంది ఓటు వేయగా 68.53 శాతం నమోదైనట్లు రిటర్నింగ్‌ అధికారులు వెల్లడించారు. నాయుడుపేటలో పోలింగ్‌ ప్రక్రియను ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య పర్యవేక్షించారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్‌ చేర్‌పర్సన్‌ కటకం దీపిక, ఎంపీపీ కురుగుండ ధనలక్ష్మి, ఏఎంసీ చైర్మన్‌ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్‌ తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, రాష్ట్ర ట్రేడ్‌ యూనియన్‌ కార్యదర్శి కట్టా వెంకటరమణారెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్‌, ఓట్టూరు కిషోర్‌ యాదవ్‌, కటకం జయరామయ్య ఉన్నారు. నాయుడుపేట డీఎస్పీ రాజగోపాల్‌రెడ్డి, సీఐలు ప్రభాకర్‌రావు, సోమయ్య, ఎస్‌ఐ శ్రీకాంత్‌ పోలింగ్‌ కేంద్రం వద్ద పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు.

బాలాయపల్లి మండలంలో..

వెంకటగిరిరూరల్‌(బాలాయపల్లి): ఎమ్మెల్సీ ఎన్నికలు బాలాయపల్లి మండలంలో సోమవారం ప్రశాంతంగా ముగిశాయి. మండలంలో1,174 పట్టభద్రుల ఓట్లు ఉండగా 672 ఓట్లు పోలింగ్‌ కాగా ఉపాధ్యాయ ఓట్లు 23కి 23 పోలయ్యాయి. 57.24 శాతం పోలింగ్‌ జరిగినట్లు అధికారులు తెలిపారు. అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుకోకుండా తహసీల్దార్‌ శ్రీనివాసులు, ఎంపీడీఓ స్వరూప, ఎస్‌ఐ వీరనారాయణలు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలు పోలింగ్‌ సరళిని పరిశీలించారు. సెబ్‌ అడిషినల్‌ ఎస్పీ రాజేంద్ర, సీసీఎస్‌ డీఎస్పీ సుధాకర్‌లు పోలింగ్‌ కేంద్రాలను పరిశీలించారు.

సూళ్లూరుపేటలో..

సూళ్లూరుపేట రూరల్‌: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. పట్టభద్రుల 3,360 ఓట్లకుగాను 2,364 ఓట్లు పోలై, 70.35 శాతం పోలింగ్‌ నమోదైంది. ఉపాధ్యాయ 251 ఓట్లకు గాను 239 ఓట్లు పోలై, 95.22 శాతం నమోదైంది. ఎమ్మెల్యే కిలివేటి సంజీయవ్య కేంద్రాలను పరిశీలించారు.

వెంకటగిరిలో..

వెంకటగిరి: మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా సాగాయి. ఉపాధ్యాయులకు సంబంధించి 275 మంది ఓటర్లుకు గానూ 256 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 93.09 శాతం పోలింగ్‌ నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. పట్టభద్రులకు సంబంధించి 4 కేంద్రాల్లో 3,821 మందికి ఓటర్లు ఉండగా 2,483 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 64 శాతం పోలింగ్‌ నమోదైంది. జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో పోలింగ్‌ కేంద్రంలో వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, రాజా కుటుంబీకుడు, ఎస్వీబీసీ చైర్మన్‌ డాక్టర్‌ వీబీ సాయికృష్ణ యాచేంద్ర, నెల్లూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్‌ దొంతు శారద తదితర ప్రముఖులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సీఐ రామకృష్ణ బందోబస్తు ఏర్పాటు చేశారు. తహసీల్దార్‌ పద్మావతి, మున్సిపల్‌ కమిషనర్‌ వెంకటరామయ్య ఎన్నికలను పర్యవేక్షించారు. కాగా తిరుపతి ఎంపీ డాక్టర్‌ ఎం గురుమూర్తి, వైఎస్సార్‌ సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్నాటి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి పోలింగ్‌ కేంద్రాన్ని పరిశీలించారు. వైఎస్సార్‌సీపీ నెల్లూరు జిల్లా ప్రచారవిభాగం జిల్లా అధ్యక్షుడు నెమళ్లపూడి సురేష్‌రెడ్డి, సీనియర్‌ నేత కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్‌ రాష్ట్ర డైరెక్టర్‌ నక్కా వెంకటేశ్వరరావు, పార్టీ పట్టణ కన్వీనర్‌ జి ఢిల్లీబాబు, న్యాయ వాది ఎల్‌ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేట డివిజన్‌లో..

సూళ్లూరుపేట: రెవెన్యూ డివిజన్‌ పరిధిలోని 9 మండలాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించారు. రెవెన్యూ డివిజన్‌ కేంద్రం పరిధిలో పట్టభద్రుల ఎన్నికలకు సంబంధించి 15,238 ఓట్లుకు గాను 10,982 ఓట్లు పోలయ్యాయి. 72.07 పోలింగ్‌ శాతం నమోదైంది. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కు సంబంధించి 894 ఓట్లుకు గాను 818 ఓట్లు పోలయ్యాయి. 91.50 శాతం పోలింగ్‌ నమోదైంది.

వైఎస్సీపీపై టీడీపీ వారి దౌర్జన్యం..

ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌ కేంద్రం వద్ద వైఎస్సార్‌ సీపీ నాయకులు, స్థానిక సీఐ వెంకటేశ్వర్లురెడ్డిపై టీడీపీ నేతలు దౌర్జన్యానికి దిగాలని ప్రయత్నించారు. నానా దుర్భాషలాడారు. సోమవారం సాయంత్రం 4 గంటలకు సూళ్లూరుపేటలోని పోలింగ్‌ కేంద్రం గేట్‌ మూసివేశారు. అంతకుముందే పోలింగ్‌ శాతం, పోలింగ్‌ సరళిని తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అధికారుల వద్దకు వచ్చేసరికి టీడీపీ నేతలు వేనాటి సతీష్‌రెడ్డి, పరసా వెంకటరత్నంతో పాటు సుమారు 50 మందికి పైగా పోలింగ్‌ కేంద్రం వద్ద పోలీసులతో వాగ్వివాదానికి దిగారు. ఎమ్మెల్యే బయటకైనా పంపండి, లేదంటే మమ్మల్ని కూడా లోపలకి పంపండి అని వాగ్వివాదానికి దిగారు. దీంతో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య బయటకు వచ్చి ఏం చేస్తున్నామయ్యా.. ఎందుకంత రాద్ధాంతం చేస్తున్నారు... మేము ఏమైనా అక్రమాలకు పాల్పడ్డామా... ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతుంటే ఎందుకు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారని ప్రశ్నించారు.

నాయుడుపేటటౌన్‌: ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబందించి నెల్లూరులో ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి కిలివేటి సుభాషిణి, కుమార్తెలు సౌజన్య దివిజలు సైతం వారి పట్టభద్రుల ఓటు హక్కును వినియోగించుకున్నారు.



సైదాపురం: క్యూలైన్‌లో నిల్చుని ఉన్న ఓటర్లు



తడ: క్యూలో వేచి ఉన్న పట్టభద్రులు



దొరవారిసత్రంలో..



వాకాడు: బారులు తీరిన ఓటర్లు



రాపూరులో..



చిన్నారులతో వచ్చి ...



చిల్లకూరు: కేంద్రంలో డీఎస్పీ, తహసీల్దార్‌ సిబ్బంది



చిల్లకూరు: దివ్యాంగుడిని తీసుకువస్తున్న పోలీసు



ఓజిలి: పోలింగ్‌ కేంద్రం వద్ద ఓటర్లు



పెళ్లకూరు: పోలింగ్‌ సరళిని పరిశీలిస్తున్న డీసీసీబీ చైర్మన్‌ సత్యనారాయణరెడ్డి



వెంకటగిరిరూరల్‌(బాలాయపల్లి): కేంద్రాన్ని పరిశీలిస్తున్న సెబ్‌ అడిషనల్‌ ఎస్పీ రాజేంద్ర



కలువాయి: దివ్యాంగులకు సహకరిస్తున్న రిటర్నింగ్‌ అధికారి సోమ్లానాయక్‌



సిరా గుర్తు చూపుతున్న వీబీ సాయికృష్ణ యాచేంద్ర,దొంతు శారద,పోట్లేళ్ల శిరిషా,అనిల్‌కుమార్‌ రెడ్డి, ప్రిస్కిల్లా, మాదాసు గంగాధరం, డీఎస్పీతో చర్చిస్తున్న ఎల్లసిరి